విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
Public Voice స్పందన

ఎక్స్‌కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్

అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవం, ప్రతి సంవత్సరం నవంబరు 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతోంది. ఆధునిక ఆరోగ్య సంరక్షణలో రోగ లక్షణాల సూచిక పాత్రను ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు.ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 200లకు పైగా జాతీయ, ఇతర సంస్థలు ఈ అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని జరుపు కుంటాయి. విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ ఎక్స్‌రే కనుగొన్న నవంబర్ 8 వ తేదీనే రేడియాలజీ దినోత్సవం జరపాలని 2011, నవంబరు 28న చికాగోలో జరిగిన రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా వార్షిక సమావేశంలో మూడు వ్యవస్థాపక సంఘాలు నవంబరు 8వ తేదీని అధికారికంగా ధృవీకరించాయి. అలా రాంట్జెన్ ఎక్స్‌రేను కనుగొన్నరోజును పురస్కరించుకొని ఈ దినోత్సవం జరుప బడుతోంది.సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగంమైన 19 వ శతాబ్దంలో రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి. విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మార్చి 27,1845 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధుల లో గల ఎక్స్ కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు.రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొఫెసర్ అయిన ఆగస్టు కుండ్త్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హోహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూ యార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డో లతో పని చేశాడు.ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది. రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడిరచాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది.ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటోగ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది. దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్‌కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్‌కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విధ్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడిరది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు. రమ్ ఫోర్డ్ మెడల్ (1896), మాటెక్కీ మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901) పొందాడు.

కార్మిక సంక్షేమం బహుదూరం..!

విద్యా హక్కు చట్టం లాగే కార్మిక సంక్షేమానికి ఉద్దేశించిన చట్టాలను సంబంధిత అధికారుల సహకారంతో, కార్మిక సంఘాల నిష్క్రియాపరత్వంతో, యాజమాన్యాలు, నీరు గారుస్తున్నాయి.కర్మాగారాల చట్టం, 1948 ప్రకారం కార్మికుల పనిగంటలు వారానికి 48 మించరాదు. ఏ రోజైనా 9 గంటల కంటే అధికంగా పని చేయించరాదు. అంతకు మించి పనిచేయించవలసి వస్తే, ఆ కాలానికి అధిక వేతనం (ఓవర్ టైమ్) చెల్లించాలి. అలాగైనా, ఒక వారంలో (6 రోజులలో) మొత్తం పని గంటలు 62కి మించరాదు. కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన 'దుకాణాలు, సంస్థల చట్టాల' ప్రకారం కూడా దుకాణాలు, సంస్థలలో పనిచేసే కార్మికుల పనిగంటల విషయమై ఇంచుమించు ఇలాంటి నిబంధనలే ఉన్నాయి. కానీ నేడు పలు సంస్థలు, దుకాణాలలో, అసంఘటిత, అనిబద్ధ రంగాలలోని కార్మికులకే కాదు, భారీ పరిశ్రమలలో ఒప్పంద కార్మికుల పనివేళలు కూడా ఎనిమిది గంటలకు మించే ఉంటున్నాయి. వీరంతా అధిక వేతనం ఊసే లేకుండా 62 గంటలకు పైగా ఒక వారంలో పనిచేస్తున్నారన్నది బహిరంగ రహస్యమే. ఈనాటికి కూడా కొన్ని సంస్థలలో ఉద్యోగుల నుండి 'మేము మా ఇష్టపూర్వకంగా రోజులో 12 గంటల వరకు పనిచేస్తామ'ని రాయించుకుని మరీ ఉద్యోగం ఇస్తున్నారు. భారీ కర్మాగారాలలో, పెద్ద పెద్ద బ్రాండ్‌ల వస్తు వులు విక్రయించే మాల్స్‌లోనూ, గొలుసు దుకాణాలలోనూ కొందరు కార్మికుల పేర్లు చట్టాల ప్రకారం నిర్వహించాల్సిన దస్త్రాలలో ఉండవు. అనధికారిక చిట్టాపుస్తకాలలోనో, హాజరు పట్టీ 2లోనో ఉంటాయి. వీరికి ఓచర్ల ద్వారా జీతాల చెల్లింపు జరుగుతుంది. వారికి కనీస వేతన చట్టం 1948 వర్తిస్తుంది. ఆ చట్ట ప్రకారం నిర్ణయించబడిన వేతనాల కంటే తక్కువ వేతనాలు చెల్లించడానికి వీలు కానీ, ఇతర విధాలుగా చట్ట నిబంధనలకు విరుద్ధంగా కానీ, యజమానులు కార్మికులతో చేసుకున్న ఒప్పందాలు చెల్లవని, ఆ చట్టంలోనే ఉంది. అయితే కనీస వేతనాలు ఎంతవరకు చెల్లించబడుతున్నాయనేది అందరికీ ఎరుకే. ఇక సాంఘిక భద్రత కల్పించే కార్మిక రాజ్య బీమా చట్టం, 1948, ఉద్యోగ భవిష్య నిధి చట్టం, 1952 అమలు గతీ ఇందుకు భిన్నం కాదు. ఇక 'భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ సెస్ చట్టం, 1996'. ఆ చట్టం ప్రకారం వివిధ రాష్ట్రాల్లో ఆ కార్మికుల సంక్షేమ మండలులు ఏర్పాటయ్యాయి. ఒక ఏడాదిలో కనీసం 90 రోజులు భవన లేదా ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న, 18 నుండి 60 ఏళ్ల మధ్య ఉండి, సభ్యత్వ రుసుము సంవత్సరానికి రూ.62 చెల్లించిన స్త్రీ, పురుష కార్మికులు ఈ చట్టం పరిధిలోకి వస్తారు. వీరు ప్రమాదం వల్ల మృతి చెందితే, వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు, శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి బీమా సదుపాయం, 50% అంగవైకల్యం కలిగితే లక్ష రూపాయలు, సాధారణ మరణానికి 30 వేల రూపాయలు, మరికొన్ని ఆర్థిక సహాయాలు ఈ చట్టం ప్రసాదిస్తుంది. ఇందుకు నిధులను భవన నిర్మాతల నుండి సెస్(%జవంం%) రూపంలో వసూలు చేస్తారు. అయితే, ఈ రంగాలలో పనిచేసే కార్మికులలో అధిక సంఖ్యాకులు నమోదు చేసుకోక పోవడం వలన వివిధ రాష్ట్రాల సంక్షేమ మండలుల వద్ద ఈ నిధులు పేరుకు పోతున్నాయి. 11122 నాటికి ఆ నిధులు రూ. 38,209 కోట్లకు చేరుకున్నాయి. ఇక సమాన ప్రతిఫల చట్టం 1976 లో అత్యవసర పరిస్థితి అమలులో ఉన్న కాలంలో ఈ చట్టం తొలుత ఆర్డినెన్స్‌గా వచ్చింది. ఈ చట్టం ప్రకారం స్త్రీ, పురుషులకు సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలి.

సర్వోన్నత న్యాయస్థానం ఒక తీర్పులో (ఖ్ఖ్ఖ శీట ఖాబఅjaప జ. జీఖ్ఖ్ఖ్ఖ్ అఅస్త్రష్ట్ర, 2016) తాత్కాలిక ఉద్యోగుల హక్కులకు సంబంధించి 'సమాన పనికి సమాన వేతనం' అనే రాజ్యాంగ సూత్రాన్ని గుర్తించింది. తాత్కాలిక ఉద్యోగులు, సాధారణ ఉద్యోగులు ఒకే విధమైన విధులను నిర్వర్తిస్తున్నందున, కరువు భత్యంతో పాటు అన్ని భత్యాలకు వారు కూడా అర్హులని ఆ తీర్పు స్పష్టం చేసింది. ఇక చట్టాల అమలు విషయంలో తరచూ వినబడే మాట ''ఇన్స్పెక్టర్ రాజ్''. ఇందుకు రెండు కారణాలు. చట్టాలు అమలుపరిచే బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగులలో అత్యధికులకు స్వలాభమే ప్రధానం. సుసంఘటితమైన ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు తమ అవినీతి కారణంగా కార్మికుల హక్కులను, ప్రయోజనాలను కాలరాస్తున్న సభ్యులను ఉపేక్షిస్తున్నాయి. ఇందుకు తోడు కార్మిక హక్కుల పరిరక్షణ, శ్రేయోసాధన లక్ష్యంగా ఏర్పడిన కార్మిక సంఘాలు ఆ లక్ష్యానికి దూరమై, వారికి తల్లివేరైన రాజకీయ పక్షాల ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. పర్యవసానం, చట్ట ప్రకారం లభించవలసిన ప్రయోజనాల నుండి కార్మికులలో అధిక సంఖ్యాకులు వంచితులవుతున్నారు. అందుకే కార్మిక చట్టాల అమలు విషయమై కర్మాగారాలు/సంస్థలు తనిఖీ చేసే ప్రభుత్వోద్యోగుల విస్తృతాధికారాలు ''సులభతర వాణిజ్య విధానం'' ప్రకారం రద్దు చేయబడినా, ఇప్పటిలా చట్టాల అమలు బాధ్యత చాలావరకు ఆయా కర్మాగారాల/సంస్థల దయాదాక్షిణ్యలకే విడిచిపెట్టక ''సామాజిక తనిఖీ'' వంటి ప్రత్యామ్నాయం అన్వేషించాలి.

విజయ గజమెక్కి శ్వేతసౌధంలోకి...

అమెరికా ఎన్నికల ఫలితాల్లో ఉత్కంఠ వీడిరది. అమెరికా ప్రజలు ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా స్పష్టమైన తీర్పు చెప్పారు. 538 ఎలక్టోరల్ ఓట్లు కలిగిన అమెరికాలో అధ్యక్షుడి పీఠం అధిరోహించాలంటే 270 ఓట్లు సాధించాలి.రిపబ్లికన్ పార్టీ మెజార్టీ మార్క్ దాటింది. దీంతో అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నిక లాంఛనమే కానుంది. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే. అంతేకాదు.. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా..హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. 'ఆమె'కు దూరంగా అమెరికా ఎన్నో దేశాలు మహిళలను ఉన్నత స్థానంపై కూర్చోబెడుతుంటే... ప్రపంచంలో అత్యంత పురాతన ప్రజాస్వామ్యంగా ప్రచారం చేసుకునే అమెరికా మాత్రం ఇప్పటిదాకా ఆ అవకాశం ఇవ్వలేదు. ఈ అధ్యక్ష ఎన్నికలలో డొనాల్డ్ ట్రంప్ విజయం అమెరికా అధ్యక్ష ఎన్నికల చరిత్రలో అత్యంత ఆశ్చర్యకరమైన సంఘటనలలో ఒకటి. డొనాల్డ్ ట్రంప్ ఎలక్టోరల్ కాలేజీ ఓటును గెలుచుకున్నారు. అనేక కీలక రాష్ట్రాల్లో సాంప్రదాయ రిపబ్లికన్ ఓటర్లను సమీకరించడంలో అతను విజయం సాధిం చాడు. రక్షణవాద, వలస వ్యతిరేక వైఖరి ద్వారా కార్మిక మధ్యతరగతి ఓటర్లను, ఆకర్షించడంలో కూడా విజయం సాధించాడు. అధ్యక్షునికి ఇది అద్భుతమైన పునరాగమనం. 78 ఏళ్ల వయసులో ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అతి పెద్ద వ్యక్తి. అమెరికా అధ్యక్ష ఎన్నిక ప్రతి దశలోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అధ్యక్ష అభ్యర్థిపై హత్యాయత్నం జరగ్గా..మరోసారి ప్రచారం మధ్యలో ఏకంగా ప్రధాన పార్టీ అభ్యర్థినే మార్చేసింది. ప్రచారం ఆసాంతం నువ్వా నేనా అన్నట్లు సాగింది. 2024 అధ్యక్ష ఎన్నికల ఫలితం ఎక్కువగా స్వింగ్ రాష్ట్రాలపైనే ఆధారపడిరది. కీలకమైన స్వింగ్ రాష్ట్రాలు అనూహ్యంగా ఈ సారి ట్రంప్‌కి మద్దతు తెలిపాయి. ఎన్నికల్లో విజయం సాధించి, అధ్యక్ష పదవిని తిరిగి పొందిన ట్రంప్ అంతర్జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపగలరు. అమెరికా విదేశాంగ విధానంలో పెను మార్పులు చేయటానికి అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడిగా తన మొదటి పదవీకాలం నుండి, డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసలను గట్టిగా వ్యతిరేకిస్తూ ''మేక్ ఇన్ అమెరికా'' విధానాలను సమర్థించేవారు. ఈ ఎన్నికల్లో విదేశీయులు అమెరికన్ల నుండి ఉద్యోగాలు తీసుకుంటున్నారనే ఆంశాన్ని ప్రచార అస్త్రంగా వినియోగించడం వల్ల యువతపై అది ప్రభావం చూపింది. యువ ఓటర్లు ట్రంప్‌కు మద్దతు పలికారు.

పెరుగుతున్న ద్రవ్యోల్బణంకి తోడుగా రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ సుదీర్ఘ పోరాటానికి అమెరికా, దాని పాశ్చాత్య మిత్రదేశాలు నిధులు అందించడం కొనసాగిస్తున్నందున విమర్శలు పెరిగాయి. ఇంతలో, ఇజ్రాయెల్ గాజాలో కాల్పుల విరమణ కోసం అమెరికా పిలుపులను ధిక్కరించింది, లెబనాన్, ఇరాన్‌తో సహా మధ్య ప్రాచ్యం అంతటా తన సైనిక చర్యలను పెంచింది. ఈ చర్యలను అమెరికన్ ఓటర్లు ఆమోదించలేదు. అందుకే ట్రంప్‌కు పట్టం కట్టారు. డొనాల్డ్ ట్రంప్ విజయపథంలో దూసుకుపోవడానికి ఒక పెద్ద కారణం ఉందంటే అది స్వదేశంలో వ్యాపించిన బలమైన అధికారపక్ష వ్యతిరేక భావన. ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అమెరికా ఓటరుకు నచ్చినట్లుంది. ఎన్నికలకు ముం దు, దేశంలో ఆర్థిక పరిస్థితులు అధ్వా నంగా ఉన్నాయని 62 శాతం మంది ప్రజ లు విశ్వసించారు. అందుకే ఈసారి ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టగల వ్యక్తికి పట్టం కట్టాలని నిర్ణయించుకున్నట్లు, అందుకే ట్రంప్ వైపు మొగ్గు చూపినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ట్రంప్‌కు అనుకూలంగా మారిన మరో అంశం ఇమ్మిగ్రేషన్ లేదా అక్రమ వలసలు అమెరికన్ ప్రజలకు ఎలా ముప్పు కలిగిస్తాయి అనే అంశంపై ప్రచారం మొత్తంగా, వలసలపై తన కఠినమైన వైఖరిని నొక్కి చెప్పాడు. అదనంగా, ట్రంప్ అపరిమిత శైలి, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థపై వాగ్దానాలతో పాటు, బలమైన దృక్కోణాలు కలిగిన దృఢమైన వ్యక్తిగా ఉండటం, అమెరికాకు మొదటి స్థానం ఇవ్వడంపై, కొనసాగుతున్న యుద్ధాలను అంతం చేయడంపై ఆయన చేసిన వ్యాఖ్యలు అన్నీ కలిసి తన గెలుపునకు దోహదపడ్డాయి. దేశ గ్రామీణ ప్రాంతాల్లోనూ డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం సాధించడంలో ఆశ్చర్యం లేదు. తన ఎన్నికల ప్రచార నినాదమైన 'విల్ మేక్ అమెరికా గ్రేట్ అగైన్' విజయ మంత్రమైంది. విజయ గజమెక్కి శ్వేతసౌధంలోకి ట్రంప్ మరో మారు అడుగు పెట్టడాన్ని స్వాగతించక తప్పదు. అగ్ర రాజ్య అధ్యక్షుడిగా విశ్వ రాజకీయ యవనికపై ట్రంప్ తిరిగి కీలక భూమిక పోషించాలి.

విలక్షణ నటుడు తుత్తి సుబ్రహ్మణ్యం

తుత్తి పదంతో చిరపరిచితులై, తెలుగు చలనచిత్ర సీమలో ఎ.వి.ఎస్ గా పిలువబడే ఆమంచి వెంకట సుబ్రహ్మణ్యం (జనవరి 2, 1957 నవంబర్ 8, 2013) తెలుగు సినిమా హాస్య నటుడు, రచయిత, దర్శకులు, నిర్మాత, రచయిత, రాజకీయ నాయకుడు, మిమిక్రీ కళాకారుడు, జర్నలిస్టు, తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేశారు. ఎ. వి. ఎస్ గుంటూరు జిల్లా తెనాలిలో 1957, జనవరి 2 న వీర రాఘవయ్య, శివ కామేశ్వరి దంపతులకు జన్మించాడు. వీఎస్ఆర్ కళా శాలలో డిగ్రీ పూర్తిచేశాడు. కాలేజీ రోజుల్లోనే రంగస్థల ప్రవేశం చేశాడు. ఆ కళాశాల లెక్చరర్ నఫీ జుద్దిన్ /ఎం.డి. సౌజన్య రాసిన నాటకాల్లో ఏవీఎస్ నటిస్తుండే వాడు. రసమయి సంస్థను రూపొందిం చి నవరస ప్రదర్శనలు ఏర్పాటు చేశాడు. ఆ తరువాత మిమిక్రీ కళాకారునిగా, పత్రికా రంగంలో మంచి జర్నలిస్టుగా పేరు తెచ్చు కున్నాడు. లలిత కళా సమాఖ్య పేరిట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖుల సహ కారంతో చిత్ర పరిశ్రమ, కళారంగం లోని మహా మహులతో ప్రదర్శనలు ఏర్పాటు చేసి సత్కారాలు, సన్మా నాలు నిర్వహిస్తుండేవాడు. శారద కళాపీఠం, నాగకళా మందిర్ వంటి విఖ్యాత సంస్థలతో పలు నాటక ప్రదర్శనలు ఇప్పిం చాడు. ఈ క్రమంలో పరిచయ మైన దర్శకుడు బాపు ''మిస్టర్ పెళ్ళాం'' సినిమాలో మంచి పాత్ర ఇచ్చి ప్రోత్సహించాడు. మొదటి సినిమాతోనే రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డు అందుకున్నాడు. ఆంధ్రజ్యోతిలో పాత్రికేయుడుగా కేరీర్ ప్రారంభించిన ఏవీఎస్ మిస్టర్ పెళ్లాం సినిమా ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. ఏవీఎస్ నటించిన ఆఖరి చిత్రం పవిత్ర.19 ఏళ్లలో ఏవీఎస్ 500 చిత్రాల్లో నటించాడు. అంకుల్ సినిమాతో ఆయన నిర్మాతగా కూడా మారాడు. సూపర్ హీరోస్ చిత్రం ద్వారా దర్శకుడు గా మారిన ఏవీఎస్ నాలుగు సినిమాలకు దర్శకత్వం వహించాడు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మా జనరల్ సెక్రటరీగా మూడు సార్లు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యాడు.ఏవీఎస్‌కు 1980లో ఆశా కిరణ్మయి తో వివాహం జరిగింది. తెనాలిలో స్టేజి కార్యక్రమాల్లో పరిచయం కావడంతో ఆమెను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఎన్టీఆర్ నిర్మించిన 'శ్రీనాథ కవి సార్వభౌముడు'లో నటించి నప్పటికీ 'మిస్టర్ పెళ్లాం' ముందుగా విడుదలైంది. ఈ రెండు సినిమా లకూ బాపు దర్శకత్వం వహించడం విశేషం. తన మొదటి చిత్రానికే నంది అవార్డు సొంతం చేసు కున్నాడు. 'మిస్టర్ పెళ్లాం' ఘన విజయం సాధించడంతో ఏవీఎస్ నట జీవితం అనుకోని మలుపు తిరిగింది. హాస్య నటుడిగా, క్యారె క్టర్ యాక్టర్‌గా సుమారు 500 సినిమాల్లో నటించారు. 'మిస్టర్ పెళ్లాం'లో 'తుత్తి' పదంతో ఆయన పేరు తెలుగు ప్రేక్షకులకు చిరపరి చితమైంది. 'సూపర్ హీరోస్', 'ఓరి నీ ప్రేమ బంగారం కానూ', 'రూమ్ మేట్స్', 'అంకుల్', 'కోతిమూక' సినిమాలకు ఆయన దర్శకత్వం వహించా డు. కొన్ని సినిమాల్లో ప్రతి నాయక తరహా పాత్రల్లోనూ మెప్పించాడు. మాయలోడు, మేడమ్, ఆమె, శభమస్తు, ఓహో నా పెళ్లంట, ధర్మ చక్రం, మా విడాకులు 'శుభలగ్నం', 'యమలీల', 'సమరసింహారెడ్డి', 'ఇంద్ర', 'కంటే కూతుర్నే కను', 'వినోదం' వంటి అనేక సినిమా ల్లో తనదైన శైలిలో నటించి ప్రేక్షక జన హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు. టీవీ నటుడిగా, వ్యాఖ్యాతగానూ రాణిం చాడు. ఎ.వి.ఎస్ తన నటన ప్రతిభకు పలు ప్రభుత్వ, ప్రైవేట్ బహుమతులు అందుకున్నాడు. అంకుల్ , ఓరి నీ ప్రేమ బంగారం కానూ అనే రెండు సినిమాలు నిర్మించాడు.చిన్ననాడు కలిసి చదువుకున్న మిత్రులను ,చదువు చెప్పిన గురువులను, నటనకు ఓనమాలు దిద్దిన మార్గదర్శకు లను ఆయన ప్రతి వేదికపైనా స్మరించుకునే వాడు. తెనాలికి రాష్ట్రానికి కళల రాజధానిగా గుర్తింపు తేవాలని ఆయన తపన పడ్డాడు. ఎన్నో వేదికలపై తీర్మానాలు చేసి ప్రభు త్వానికి పంపాడు. రాష్ట్రంలో నగరాలకే పరిమితమైన అంతర్జా తీయ ఫిలిం ఫెస్టివల్ పండుగను అత్యంత వైభవంగా తెనాలిలో జరిపేందుకు ఏవీఎస్ చేసిన కృషి మరువలేనిది. చలన చిత్ర పరిశ్రమకు చెందిన ఉద్దండు లను రప్పించి ఆంధ్రా ప్యారిస్ గొప్ప తనాన్ని చాటాడు. కళా తపస్వి కె.విశ్వనాథ్, నటులు మురళీ మోహన్ తదితరులకు బొల్లిముంత శివరామకృష్ణ స్మారక కళా పురస్కారాన్ని అంద జేయడంలో భాగస్వామి అయి నాడు. రంగస్థల నటునిగా, మిమిక్రీ కళాకారునిగా తన జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలను చవిచూసిన ఏవీఎస్ కళాకారులను ప్రోత్స హిస్తూ ముందుకు నడిపించాడు. వివేకా విద్యా సంస్థలు, గ్లోబల్ ఆసుపత్రితో కలిసి రెండుసార్లు మెగా వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మందికి ఉచిత వైద్య సేవలు అంద చేశాడు. పట్టణంలో ఓపెన్ ఆడిటోరియం నిర్మించాలని కలలు కన్నాడు.'తుత్తి' మ్యానరిజం చేసిన, ఘటో త్కచుడు సినిమాలో 'రంగుపడుద్ది', శుభలగ్నం సినిమాలో 'గాలి కన పడుతుందా' వంటి డైలాగు లతో ఆయన ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. తెనాలిలో ఉదయం పత్రికలో రిపోర్టరుగా చేరాడు. ఆ తరువాత ఒంగోలులో స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేశాడు. విజయవాడలో ఆంధ్ర జ్యోతి పత్రికలో సబ్ ఎడిటర్‌గా, ఇన్‌చార్జిగా పనిచేసే దశలో చిత్ర పరిశ్రమకు వెళ్లాడు. అదే ఆయనకు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. దాదాపు 500 సినిమాల్లో నటించి హాస్య నటుడిగా పేరు సంపాదిం చాడు. నిర్మాతగా అంకుల్, దర్శకు నిగా సూపర్ హీరోస్, కోతిమూకలు సినిమాలు నిర్మించాడు. పౌరాణిక సినిమాల్లో శకుని, నారదుని పాత్ర ల్లోనూ నటించాడు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా పని చేశాడు. సినీనటుడు బ్రహ్మానందం ఆయన మంచి స్నేహితులు. ఆయన స్థాయికి చేరుకోవాలని లక్ష్యం ఉండేదని, నటుడు కమల హాసన్, కమేడియన్ నగేష్ అంటే తనకు ఇష్టమని పల